01ATP16_01ATP16.qxd 16-12-2022 PM 10:52 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 17 డిసెంబర్ 2022 పేజీలు : 04


### డిసెంబరు ఆఖరులోగా అన్ని ఇళ్లూ

# బేస్ మెంట్ స్థాయికి రావాల్సిందే

**- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి



కార్యక్రమానికి హాజరైన అధికారులు

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

2023 నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టేనాటికి అనంతపురం డివిజన్లో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లన్నీ బేస్ మెంట్ స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అనంతపురం డివిజన్‌లో ఇళ్లనిర్మాణాల పురోగతి, నాడు-నేడు విద్య, గ్రామ సచివాలయాల నిర్మాణాపలై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయడంలో వార్డు అడ్మిన్‌లు, అమెనిటీస్ సెక్రెటరీలది కీలక పాత్ర అన్నారు. ఒకవైపు ఇళ్ల పట్టా కోసం ఎంతో మంది ప్రజలు నిత్యం దరఖాస్తులు చేసుకుంటుంటే మరోవైపు పట్టా పొందిన వారు నిర్మాణాలు ప్రారంభించకుండా ఉండటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని లబ్ధిదారులకు స్పష్టం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఇళ్లనిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేసే కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ బాషా, విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎం.సురేంద్ర, సర్వశిక్ష అభియాన్ ఏపిసి తిలక్ విద్య సాగర్, నగర కమిషనర్ భాగ్యలక్ష్మి, మెప్మా పిడి విజయలక్ష్మి, డివిజన్‌లోని మండల తహశీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, మండల హౌసింగ్ ఇంజినీర్లు, గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు కళ్లెం..!

**- 98 మంది ఎమ్‌డీఎల్ అక్రమార్కులకు రాయల్టీలు నిలిపివేత**

**- మొదటి తాఖీదులకు స్పందించని ఎమ్‌డీఎల్ హక్కుదారులు**



ముడిసరుకు రవాణా చేస్తున్న వాహనాలు



తాడిపత్రిలోని గనులు శాఖ కార్యాలయం

**తాడిపత్రి, ప్రభాతవార్త:**

తాడిపత్రి, రాయలచెరువు ప్రాంతాలలో గనుల శాఖ అధికారులను బురిడీ కొట్టించి కోట్లకు పడగలెత్తిన ఎమ్‌డీఎల్‌అక్రమార్కులపై సంబంధిత అధికారులు ఎట్టకేలకు కొరడా ఝులిపించారు. మూడున్నర నెలల కిందట జారీ చేసిన తాఖీదులకు ఎమ్‌డీఎల్ హక్కుదారుల నుంచి సమాధానం కరవవడంతో వారికి రాయల్టీల మంజూరును నిలిపివేస్తూ గనుల శాఖ నిర్ణయం తీసుకుంది. వేళ్ల మీద లెక్కపెట్టగలిగి నవారు మినహా దాదాపు 80 మంది నుంచి తామిచ్చిన నోటీసులకు ఎలాంటి స్పందన లేకపోవడంతో గనుల శాఖ అధికారులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఏళ్ల తరబడి సాగుతున్న అక్రమాల కు కళ్లెం వేయడానికి అధికారులు బుధవారం శ్రీకారం చుట్టారు.



అధికారుల దాడిలో చిక్కిన అక్రమ రవాణావాహనాలు(పాతచిత్రం)

**- ఆగని అక్రమాలు..!**

మైనింగ్ డీలర్ మిగతా 2 లో

# ఎంత కష్టం.. ఎంత నష్టం

**- పంట నష్టంపై పార్థుని అవాక్కు - నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలి - మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి డిమాండ్**



పంటను పరిశీలిస్తున్న బి.కె పార్థసారథి

**రొద్దం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఈఏడాది అధిక వర్షాలు కురువడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. క్షేత్రస్థాయిలో పంటలను పూర్తిగా పరిశీలించి నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. శుక్రవారం బికె. సార్థసారథి పంటలను పరిశీలిస్తూ పెద్ద గువ్వల పల్లి దారిలోనున్న రైతు గుడిసె రామాంజినేయులు అలాగే నరసింహప్ప రైతు సాగు చేసిన కంది పంటను పరిశీలించి పంటల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు ఎకరానికి రూ. 8 వేలు పెట్టుబడి పెట్టామని ఎనిమిది ఎకరాలకు దాదాపు 80 వేలు విత్తం వచ్చినప్పటి నుంచి పూత కాయ దశలో ఉన్నప్పుడు మందులు పిచికారి చేయడానికి రూ. 5వేలు ఖర్చు అవుతుం దని ఇలా ఐదు మార్లు కంది పంటలకు మందును పిచికారి చేసామని తెలిపారు. ఇందుకు తోడు ఈ యేడాది అధిక వర్షాలు, పంట పూర్తిగా దెబ్బతిన్న దని.. ఇంత వరకు అధికారులు కూడా స్పందించ లేదని.. ఇలాగైతే ఏలా అని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిణి చేసిన నాసిర కం విత్తనాల వల్ల దిగుబడి రాలేదన్నారు. మండల వ్యాప్తంగా కంది పంట 4వేలా 200 వందల హెక్టార్లలో సాగు చేసారు. అంతే కాకుండా పత్తి, మిరప, మొక్కజొన్న, వరి, ఆముదం , సెనగ అన్ని రకాల పంటలకు ఈ ఏడాది తీవ్ర నష్టం వాటిల్లిందని.. అనంతరం పాత్రికేయులతో బి.కె ప్రార్థసారథి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ పాలనలో ఇన్‌పుట్ సబ్సిడి ఇన్సూరెన్స్ సమయానికి ఇచ్చేవారమని.. రైతుల అభివృద్ధి కోసం సబ్సిడితో ట్రాక్టర్లు, సబ్సిడి పరికరాలు, డ్రిప్, స్రింక్లర్లు, రైతులకు ఇచ్చామనా న్నారు. అన్ని విధాలా రైతులను ఆదుకున్నామన్నారు. ఈరోజు వైసీపీ ప్రభుత్వం జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కేదే తప్పా అభివృద్ధి ఏమాత్రం లేదన్నారు. అక్కడ బటన్ నొక్కి ఆ పన్ను, ఈపన్ను అంటూ నాలుగు రేట్లు వసూలు చేయిస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్తున్నారని మండి పడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వాన్ని విసికించుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాఅధికార ప్రతినిధి రొద్దంనరసింహులు, పార్లమెంటుమహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, నియోకవర్గ కమిటి అధ్యక్షలు చిన్నప ప్పయ్య, కన్వీనర్ నరహరి, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు ఈ హరిష్, మండల ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ, చంద్రశేఖర్, వి. చంద్రశేఖర్, ఎం. కొత్తపల్లి సర్పంచ్ నాగరాజు, వీరాంజినేయులు, ఇమాం. నారాయణప్ప, వేణుగోపాల్, నాగరాజు, నారాయణ తదితరులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన మినీ కాన్ఫరెన్స్ హాల్, కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి వ్యయసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యసాయ, అనుబంధ శాఖల అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, అభ్యుదయ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్, గత సమావేశంలో చర్చించినటు వంటి అంశాలపై తీసుకున్నటు వంటి చర్యల గురించి చదివి వినిపించడం జరిగింది. తర్వాత అజెండా వారిగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల యొక్క ప్రగతి నివేదికను సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ప్రణాళికలు తయారు చేసేటప్పుడు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు ఎంత అవసరం అనే అంశాలను పరిశీలించి వాటిని ఇండెంట్ ఇవ్వ వలెను. అలాగే మిగతా 2 లో

### మాండూస్ తుఫాను నష్టపరిహారంకై

# ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**-ఆర్‌బికెల ద్వారా నాణ్యమైనసేవలు**

**-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అగ్రిఅడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అగ్రిఅడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డిలు



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

మాండూస్ తుఫాను ప్రభావం వలన పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, అగ్రిఅడ్వైజరీ బోర్డు జిల్లా చైర్మన్ ఆవుటాల రమణారెడ్డిలు వ్యవసాయాధికారులకు సూచించారు. శుక్రవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ, మాండూస్ తుఫాను వల్ల అధిక వర్షాలకు వరి, పత్తి, టమోట తదితర రకాల పంటలు దెబ్బతిన్నాయని, క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలించి పూర్తి వివరాలతో ఆర్‌బికెల యందు సోషల్ ఆడిట్ జాబితా పెట్టి అంచనాలను సిద్ధం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాండూస్ తుఫాను బాధితులకు సహాయం అందించాలని ఆదేశించారని, జిల్లాలో దెబ్బతిన్న పంటల వివరాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలన్నారు. రైతుబరోసా కేంద్రాలలో ఆర్‌బికె మిత్రలు అందుబాటులో ఉండాలని, రైతులకు అందిస్తున్న సున్నావడ్డీ రుణాలు ఒక లక్ష రూపాయల నుండి 2 లక్షల వరకు పెంచేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. తాను జిల్లాలో 31 మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని, రైతుభరోసా కేంద్రాల పరిధిలోని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, సమస్యలు పరిష్కరించి రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. వర్షాల వల్ల పంటలు నష్టపోయిన మొక్కజొన్న, దానిమ్మ పంటలకు కూడా ఇన్సూరెన్స్ అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఆర్‌బికెలలో అవసరమైన ఎరువులు, పురుగుల మిగతా 2 లో

# 5జి సర్వీస్ పేరుతో సైబర్‌మోసాలు.. జాగ్రత్తగా ఉండండి

**- జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి**

**అనంతపురం క్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ప్రస్తుతం 5జి సేవల వినియోగం కోసం కస్టమర్లు ఉత్సాహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో 4జి నుంచి 5జి మారండి, మీకు కావాల్సిన సేవలు మేం అందిస్తాం అంటూ కొందరు సైబర్ నేరగాళ్ల మెసేజ్‌లు, లింక్‌లు పంపిస్తున్నారు. ఇదంతా నిజమని నమ్మిన కస్టమర్లు ఆ లింక్‌లను క్లిక్ చేస్తే ఫోన్‌లో డేటా అంతా సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లిపోతుంది. దాంతో బ్యాంకు ఖాతాలకు లింక్ అయి ఉన్న ఫోన్ నెంబర్ తెలుసుకుంటారన్నారు. ఆ నెంబర్‌ను బ్లాక్ చేయించి, సిమ్ స్వాప్ దందాకు పాల్పడి, అదే నెంబర్‌తో మరోసిమ్ తీసుకుని బ్యాంకు ఖాతాలకు లింక్ చేసి డబ్బంతా కొల్లగొడతారన్నారు. లేదా 5జి సర్వీసులు అందిస్తున్నామంటూ వివిధ రకాల చార్జీల పేరుతో అందినంత దండుకుని ఉడాయిస్తారన్నారు. ఇటువంటి పలు రకాల సైబర్ మోసాలపై కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. 5జి పేరుతో ఎవరైనా మిమ్మల్ని మోసగిస్తే వెంటనే సైబర్ క్రైం పోలీసు అధికారులకు స్కామ్‌ను నివేదించాలని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని, లేదా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి డయల్ చేయాలని సూచించారు.

# టీచర్ల బదిలీల దరఖాస్తులో టెక్నికల్ సమస్యలు...!



టెక్నికల్ సమస్యలు పరిష్కారం కోసం డీఈవో ఆఫీసుకు వచ్చిన టీచర్లు

**సమస్యలను పరిష్కరించాలని వందలాది అర్జీలు**

**నేటితో ముగియనున్న బదిలీ దరఖాస్తుల గడువు**

**ఆందోళన చెందుతున్న టీచర్లు**

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

**బదిలీల దరఖాస్తులో ఉపాధ్యాయులు పలు టెక్నికల్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలను పరిష్కరించాలని టీచర్లు దూర ప్రాంతాల నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి తరలివస్తున్నారు. బదిలీ దరఖాస్తుకు శనివారం ఆఖరి రోజు కావడంతో ఉపాధ్యాయులు టీచర్లు ఆందోళన చెందుతున్నారు.**

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల కోసం జీవో నెం:187ని విడుదల చేసింది.ఆ జీవో ప్రకారంగా ఈనెల 12వ తేదీ నుంచి జనవరి 11వ తేదీ వరకు బదిలీల ప్రక్రియ కొనసాగనుంది. ఆ జీవో ప్రకారంగా జీరో సర్వీస్, 5-8 ఏళ్ల సర్వీసు పూర్తి అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు రెండు వేల మందికి పైగా బదిలీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి వుంది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులలో దాదాపు 1000 మంది ఉపాధ్యాయులు పలు టెక్నికల్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలా టెక్నికల్ సమస్యలు ఎదుర్కొంటున్న టీచర్లలో కొందరు నేరుగా, మరి కొందరు గూగూల్ ఫాం ద్వారా తమ సమస్యను ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువస్తున్నారు. శనివారంతో దరఖాస్తుల గడువు ముగుస్తుండటంతో దరఖాస్తు చేయడంతో టెక్నికల్ సమస్యలు ఎదుర్కొంటున్న టీచర్లు ఆందోళన చెందుతున్నారు. దరఖాస్తు గడువు లోపు టెక్నికల్ సమస్యలు పరిష్కారం కాకపోతే తాము బదిలీల్లో నష్టపోయే అవకాశం వుందని, అందువలన టెక్నికల్ సమస్యలను విద్యాశాఖ అధికారులు వెంటనే పరష్కారించాలని కోరుతున్నారు.

ఆందోళన పడొద్దండి : ఆర్జేడీ, ఇన్‌ఛార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి

ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సమయంలో డెటాఫ్ జాయింగ్ ఇతర టెక్నికల్ సమస్యలు వస్తున్నట్లు తన దృష్టికి వచ్చింది. అలాంటి టెక్నికల్ సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. ఏ ఒక్క టీచర్‌కి అన్యాయం జరగకుండా బదిలీలకు పాదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నాం.



టెక్నికల్ సమస్యలు పరిష్కరించే టీం

# నగరంలో పచ్చదనం పెంపొందిద్దాం

**- 20న పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం - నగర మేయర్ మహ్మద్ వసీం**

**అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

నగరంలో పచ్చదనం పెంపొందించేందుకై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 20న పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో శుక్రవారం మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కమిషనర్ భాగ్యలక్ష్మిలతో కలిసి కార్పోరేటర్లు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీంమాట్లాడుతూ..ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని కోవూరు నగర్, లెక్చరర్స్ కాలనీలో పార్కులలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటితోపాటు నగరంలోని 50 డివిజన్ల పరిధిలోనూ చెట్లు నాటించే విధంగా కార్పోరేటర్లు సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలో పెద్ద ఎత్తునమొక్కలు నాటడంద్వారా అనంతపురం నగరాన్ని గ్రీన్ అనంతగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఈ నాగమోహన్, కార్పోరేటర్లు శ్రీనివాసులు, ఇషాక్, చంద్రమోహన్‌రెడ్డి, కమల్ భూషణ్, బాలాంజినేయులు, సుమతి, బాబా ఫక్రుద్దీన్, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

# పదవులకు రెండేళ్లు.. నాయకులకు కన్నీళ్లు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఎలాంటి ఫలితాలివ్వని బిసి కార్పోరేషన్ల ఏర్పాటు ద్వారా జగన్‌రెడ్డి చేసిన మోసానికి రెండేళ్ల గడువు ముగిసిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దుయ్యబట్టారు. ఆయన శుక్ర వారం అనంతపురంలో విలేకర్లతో మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల వారిని ఉద్ధరించేందుకని నమ్మించిన 56 బిసి కార్పోరేషన్ల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిందని, వాటి వల్ల ఒకరికి కూడా మేలు కలగలేదని పేర్కొన్నారు. వైసీపీకి పనిచేసిన 56 మంది చైర్మన్లుగా, మరో 672 మంది డైరెక్టర్లుగా పదవులు పొందినా అవి అలంకార ప్రాయంగా మిగిలాయన్నారు. పది మందికి సాయం చేయలేని సదరు పదవులు పోయినందుకు చాలా మంది ఈ రోజు సంతోషపడి ఉంటారన్నారు. చైర్మన్లుగా ఎంపికైన వారు తొలినాళ్లలో తమతమ సామాజిక వర్గాలకు ఎంతో సాయపడతామని భావించారన్నారు. రెండేళ్ల తరువాత వెనక్కి తిరిగి చూసుకుంటే మునుపటి గౌరవం కూడా వారికిప్పుడు ఆయా సామాజిక వర్గాల్లో లభించడం లేదన్నారు. ఎందుకూ కొరగాని పదవులిచ్చి జగన్‌రెడ్డి సొంత పార్టీ నాయ కులనే అవమానాలకు, మానసిక క్షోభకు గురి చేశారని విమ ర్శించారు. తెలుగు దేశం పాలనలో 4.40 లక్షల మంది బిసిలకు స్వయం ఉపాధి అవ కాశాలు కల్పించిన బిసి కార్పోరేషన్లను జగ న్‌రెడ్డి పూర్తి నిర్వీర్యంగా మార్చి కోట్లమంది బిసి లకు నమ్మకద్రోహం చేశారన్నారు. ఆదరణ ద్వా రా ఆధునిక పనిముట్లు అందుకునే ఎందరో బిసిలు తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయాన్ని పొందే అవకాశాన్ని జగన్‌రెడ్డి పోగొట్టాడన్నారు. ఇలాంటి అన్ని అంశాల్లో బిసిలను మోసగించిన జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు బిసిలందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



కాలవ శ్రీనివాసులు

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు.





అమ్మవారిని దర్శించుకుని వస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

## గౌని గోవిందరెడ్డి గుండెపోటుతో మృతి

### - నివాళులు అర్పించిన మాజీ మంత్రి పరిటాల సునీత



మృతునికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, డిసెం బర్ 16 ప్రభాతవార్త

మండలపరిధిలోని కోనేటి నాయుని పాళ్యం పంచాయితీ శివపురంగ్రామానికి చెందిన గౌని గోవందరెడ్డి గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలు సుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత మృతునికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి, రామగిరి తేదేపా మండల కన్వీనర్లు యాతం పోతులయ్య, దుబ్బార్లపల్లి సుధాకర్, టిడిపి నాయకులు నెట్టెం వెంకటేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలకు ఎంపికైన లక్ష్మితికి అభినందనలు

శింగనమల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఎస్ఎపి ఆధ్వర్యంలో జరుగుతున్న జగనన్న క్రీడా సంబరాలలో వాలీ బాల్ పోటీల్లో రాయలసీమ జోన్ కాంపిటీషన్ లో గెలిపొంది విశాఖలో జరిగే తుది పోటీలకు అర్హత సాధించిన శింగనమల జట్టులోని సభ్యులు తరిమెలకు చెందిన లక్ష్మిపతిని ఇల్లూరు భారత్‌గ్యాస్ ఏజెన్సీ వారు ఉమాకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో తరిమెల ఎల్లూరి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.



లక్ష్మిపతిని సన్మానిస్తున్న దృశ్యం

## తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.65.94 కోట్లు మంజూరు

### -135 పనులకు ఆమోద ముద్ర - ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.65.94 కోట్లు రూపాయలు మంజూరు చేసిందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులకు వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవడానికిగాను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఈ నిధులు విడుదల చేశారన్నారు. నియోజకవర్గంలో 24 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇ.ఎన్.సిలకు తాను ప్రతిపాదనలతో విన్నవించడం జరిగిందన్నారు. దీంతో ఆ పనులు వెంటనే చేపట్టాలని జిల్లా అధికారులకు ఉన్నతాధికారులు సూచించారన్నారు. వాటితోపాటు ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కారానికి 7668.25 కోట్ల రూపాయలతో పనులు చేపడుతున్నారని దానికి సంబంధించి ప్రభుత్వం 21-12-2022న జీఓ నంబర్ 918ను విడుదల చేసిందన్నారు. ఆ నిధులలో ఉరవకొండ నియోజకవర్గంలో తాను ప్రతిపాదించిన ప్రతి తాగునీటి పనులకు ఆమోదం తెలిపారన్నారు. నియోజకవర్గంలో 65.94 కోట్ల రూపాయలతో చేపట్టబోయే 135 పనులకు ఆమోదముద్ర లభించిందన్నారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నా రు. ఈ నిధులలో జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కుళాయి వేసి తాగునీటిని అందిచేందకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమం త్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికుధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఎమ్మెల్సీ తో చర్చించిన ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ :** కాగా నియోజకవర్గానికి తాగునీటి సమస్యల పరిష్కారానికి 65.94 కోట్ల రూపా యలు నిధులను ప్రభుత్వం విడుదల చేసిన క్రమంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను శుక్ర వారం ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, వజ్రకరూరు ఏఈ దాక్షాయణి కలిసి చర్చించారు. ఏఏ మండలానికి ఏఏ పనులు చేపట్టాలన్న విషయమై ఎమ్మెల్సీతో వివరాలు సేకరించారు.

## 19 నుంచి రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ గ్రాండ్ లాంచ్‌కు సగర్వంగా స్వాగతం పలుకుతోంది జీ తెలుగు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తెలుగు లోగిళ్లలో నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు కేరాఫ్ జీ తెలుగు. ఇప్పటికే ఎన్నో అద్భుతమైన సూపర్‌హిట్ సీరియల్స్‌ను అందించిన జీ తెలుగు ఇప్పుడు రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ అనే సరికొత్త సీరియల్‌తో మనముందుకు రాబోతోంది. ఈ కథ రాజేశ్వరి అనే ఒక అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. తన కుటుంబాన్ని ఎంతగానో ప్రేమించే రాజేశ్వరి ఓ కెఫెని నడుపుతుంది. ఎంతో పేరున్న కెఫెని దిగ్విజయంగా నడుపుతున్నా కూడా ఆమె దృష్టి ఎప్పుడు లాభాలవైపు ఉండదు. తనకుతోచినంత ప్రతి ఒక్కరికీ సాయం చేస్తూనే ఉంటుంది. రాజేశ్వరి పాత్రలో లిఖిత మూర్తి నటడించింది. మరోవైపు ఈ సీరియల్‌లో రుద్రనీలకంఠ పాత్రలో ఆకర్ప్రెముడి నటించాడు. హోటల్ బిజినెస్‌లో అప్రతిహతంగా దూసుకుపోతున్న రుద్రకు లాభాలే పరమావధి, ఇంకా చెప్పాలంటే తన పేరునే తన బిజినెస్‌కు బ్రాండ్‌గా మార్చుకున్నాడు. అతనికి మానవ సంబంధాల కంటే ఆర్థిక సంబంధాలంటే ఆసక్తి ఎక్కువ. కానీ కన్నతల్లి మాటంటే రుద్రకు గౌరవం ఎక్కువ. రాజేశ్వరి యొక్క మాట తీరు, ఆమె వండేవంటల రుచితో తన కెఫె ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటుంది. అదే సమయంలో ఈ కెఫె రుద్ర యొక్క హోటల్ కంటే అద్భుతమైన బిజినెస్ చేస్తుంది. ఇదే ఇద్దరి మధ్య వివాదానికి దారి తీస్తుంది. మరి ఇలాంటి సమయంలో ఈ ఇద్దరు ఒకరి నొకరు పోటీగా మారతారా..? ఇక్కడే అసలు ట్విస్ట్ ప్రేక్షకుల్ని థ్రిల్‌కు గురిచేస్తుంది. వ్యాపారం వారిద్దరిని ఒక చోట చేర్చినప్పటికీ, రుద్ర రాజవేశ్వరి బద్ధ శత్రువుగా ఎలా మారాడో తెలియాలంటే రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ సీరియల్‌కు అస్సలు మిస్ కాకుండా చూడాల్సిందే. రాజే శ్వరి విలాస్ క్లబ్లే టెస్ట్ ప్రోమోలు సీరియల్‌పై హైప్‌ని పెంచాయి. ఆ హైప్‌కు ఏ మాత్రం తగ్గకుండా సీరియల్ రూపొందించారు. దర్శ క నిర్మాతలు, డిసెంబర్ 19 నుంచి సోమ వారం నుంచి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఈ సీరియల్ జీ తెలుగులో ప్రసా రం కానుంది. చార్మినార్ నేపథ్యంలో అద్భు తంగా, ఆహ్లాదంగా రూపొందించిన ఈ సీరియల్. మిమ్మల్ని ఆకట్టుకుం టుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ సీరియల్ పోస్టర్

## 30వ డివిజన్‌లో మూడవ రోజు జనసేన శ్రమదానం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం రహదారులకు ఏర్పడిన గుంతలు సైతం పూడ్చలేని దుస్థితిలో ఉందని, ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో స్పందించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి వరుణ్ తన సొంత నిధులను వెచ్చించి శ్రమదానం కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. మూడవ రోజు శుక్రవారం నగరంలోని 27, 30 డివిజన్లలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భాష్యం పాఠశాల వద్ద రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో కంకర పొడి, సిమెంట్‌మిశ్రమాన్ని వేసి గుంతలు పూడ్చారు. రహదారి మొత్తం గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఈ రోడ్డుపై ప్రయాణం దుర్భరంగా మారిందని స్థానికులు వాపోయారు. ఒక్క ఫోన్ కాల్ చేయగానే జనసేన నాయకులు టిసి వరుణ్, జనసేన సైనికులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయడం పట్ల స్థానికులు జనసేన పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు అర్బన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ వరుణ్ చేపట్టిన ఈ కార్యక్రమానికి అనంత ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడం ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ టిసి వరుణ్ నాయకత్వంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, దరాజ్‌బాష, నగర కార్యదర్శిలు మురళీ, రాజేష్ కన్న, లాల్ స్వామి, వెంకటరమణ, నెట్టిగంటి హరీష్, ఎం.కృష్ణ, పవన్, కార్యక్రమాల కమిటీ సభ్యులు, సంతోష్‌కుమార్, నాయకులు తాతయ్య, పవనిజం రాజు, చరణ్, శ్రీనివాస్, వడ్డే వెంకటేష్, తోట మోహన్, నజీమ్, మల్లీ, నౌషాద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





శ్రమదాన కార్యక్రమంలో భాగంగా గుంతలను పూడ్చి వేస్తున్న జనసేన నాయకులు

## గ్రామాల్లో వైసీపీ నాయకులను నిలదీయండి

### - అభివృద్ధి పనులు లేవు.. సంక్షేమ పథకాల్లో కోత - ఓబుళనాయనిపల్లిలో ఇదేం ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ - పరిటాల శ్రీరామ్‌ను అడ్డుకోలేక గ్రామంలో కరెంటు కట్ - సెల్‌ఫోన్ లైట్ల వెలుగులోనే ముందుకెళ్లిన పరిటాల శ్రీరామ్



పరిటాల శ్రీరామ్‌కు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



ప్రజలతో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

గ్రామాల్లో వైసీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు తల ఎత్తుకుని వెళ్లే పరిస్థితులు లేకుండా పోయాయని గ్రామాల్లో వైసీపీ నాయకులను నిలదీయండి అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం మండలంలోని ఓబుళ నాయనిపల్లి గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిటాల శ్రీరామ్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యల ను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మహిళలు పెద్ద ఎత్తున హారతులు పట్టి, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్ర జలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేతగాని వ్యక్తి, ఓ అసమర్ధుడైన జగన్ మోహన్‌రె డ్డికి అధికారాన్ని ఇచ్చి ప్రనజలు పెద్ద తప్పిదం చేశారన్నారు. ఈ సారి అలాంఇ తప్పు చేయకూడదని విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన్‌ఔడ్డి పాలనలో రా ష్ట్రం నాశనమైందన్నారు. కనీసం గ్రామాల్లో కనీస సౌకర్యాలు,మౌలిక సదు పాయలు కల్పించడంలో స్థానికంగా ఉండే ప్రజా ప్రతినిధులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎక్కడ కనిపి ంచినా వారిపై తిరగబ డా లని పరిటాల శ్రీరామ్ ప్రజలకు పిలుపుని చ్చారు. సమస్యలు పరిష్కరిం చాలంటూ నిలదీయాలన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజా సమ స్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యే తన విలాసాల్లో మునిగిపో యారన్నారు. ఇక వైసీపీ పాలనకు, ధర్మవరంలో రౌడీ పాలనకు చరమగీతం పాడాలన్నారు.

**వైసీపీ నేతలు అక్కసు.. కరెంట్ కట్..! సెల్‌ఫోన్ల లైటింగ్‌తో పరిటాల శ్రీరామ్ ముందుకు ..**

ధర్మవరం మండలంలోని ఓబుళనాయునిపల్లి గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. అయితే పరనిటాల శ్రీరామ్‌కు వస్తున్న జనాధరణను జీర్ణించుకోలేకపోయిన వైసీపీ నాయకులు గ్రామంలో కరెంట్ కోతను విధించారు. విద్యుత్ శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి కరెంటును నిలిపివేయించారు. అయినప్పటికీ రెట్టింపు ఉత్సాహంతో పరిటాల శ్రీరామ్ కార్యక్రమం కొనసాగింది. సెల్‌ఫోన్‌లైట్ల వెలుగులో పరిటాల శ్రీరామ్ ప్రజలతో మాట్లాడారు. శ్రీరామ్ వస్తుండగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తమ సెల్‌ఫోన్లలో లైటింగ్ వేసి సాదరం గా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె

### - పూలవర్షం కురిపించిన కొట్టువారిపల్లి పంచాయతీ గ్రామస్తులు

అమడగూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

వైకాపా నాలుగేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రసాయిలో ప్రజల వద్ద నేరుగా వారి కష్టాలను తెలుసుకోవడానికి తెలుగు దేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మండలంలోని కొట్టువారిపల్లి పంచాయతీలోని జవకల కొట్టువారిపల్లి, బాలప్పగారిపల్లి, సానేవారిపల్లి, తదితర గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్తులకు పల్లెకు హారతులు పట్టి మహిళలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులతో మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం రావాలంటే ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జగన్‌కు పోలీసులు వుంటే మా నాయకులకు ప్రజలు వున్నారన్న విషయం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తు చేసుకోవాలన్నారు. కోతలతో విద్యాదీవెన అమలు చేస్తున్నారని విమర్శించారు. రివర్స్ టెండర్ అంటూ పోలవరాన్ని గోదావరిలో ముంచేశారన్నారు. వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదన్నారు. నిత్యావసరధరలు ఆకాశాన్ని అంటుతున్నాయ న్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నా న్నారు. పేద ప్రజల కడుపు నింపే అన్నా క్యాంటీన్లు రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఖర్మ నుండి తప్పించుకోవాలంటే అధికారంలోకి చంద్రబాబు నాయుడు రావాలని నిరుపే దలకు కడుపునిండా 5 రూ పాయలకే అన్న క్యాంటీన్ ద్వారా కడుపు నింపాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ గోపా ల్‌రెడ్డి, రాష్ట్ర ఎస్టి సాధి కార సమితి అధ్యక్షులు కాలేనాయక్, ట్రేడింగ్ కమిటీ నియోజకవర్గం అధ్యక్షులు హనుమంతురెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, కుమార్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ కృష్ణమూర్తి, సత్యసాయి జిల్లా రైతు సంఘం అధికార ప్రతినిధి కమ్మర రెడ్డప్ప, మాజీ కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, ఉత్తప్ప, ఎంపిపి రామచంద్ర, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి, రామిరెడ్డి, రమణారెడ్డి, తుమ్మిల రెడ్డి, హనుమంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చలమయ్య, నారా యణస్వామి, టిఎన్‌టియుసి స్టూడియో మూర్తి, చంద్రమోహన్, చలపతి, బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకటేష్, మాజీ సర్పంచు కాసుల వెంకటరమణ, వడ్డెర సంఘం అధ్యక్షులు వలిపి కిష్టప్ప, ఐటిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపాల్, అశోక్, లక్ష్మినారాయణ, రహంతుల్లా, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జవకల గ్రామంలో పోస్టర్లు విడుదల చేస్తున్న మాజీ మంత్రి పల్లె

## త్వరితగతిన వీధి దీపాలు అందుబాటులోకి తీసుకురండి - నగర మేయర్ మహ్మద్ వసీం



వీధి దీపాలపై అధికారులతో మాట్లాడుతున్న మేయర్

అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

నగరంలో జరుగుతున్న ఫోర్‌లైన్‌రోడ్డుపై ఏర్పాటు చేసు ్తన్న వీధి దీపాలను త్వరి తగ తిన అందుబాటులోకి తీసుకు రావాలని నగర మేయర్ మహ్మ ద్ వసీం కాంట్రాక్టర్లకు సూచిం చారు. నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని విజయనగర్ ప్రాం తంలో శుక్రవారం మేయర్ మహ్మద్ వసీం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఫోర్‌లైన్ రహదారి పక్కన స్ట్రీట్ లైట్లు లేక రాత్రి పూట ఇబ్బంది పడుతున్నామని మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన రహదారి పనులు చేపడుతున్న కంపెనీ ప్రతినిధులతో ఫోన్ ద్వారా సమస్యను తీసుకెళ్లి త్వరితగతిన లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై స్పందించిన వారు మరో పది రోజుల్లో పనులు పూర్తి చేసి లైట్లను అందుబాటులో ఉంచుతామని మేయర్‌కు వివరించారు. మేయర్ వెంట కార్పోరేటర్ కమల్ భూషణ్, ఎస్ఈ నాగమోహన్, డీఈ చంద్రశేఖర్ తోపా టు స్థానికులు పాల్గొన్నారు.

## తవ్వకాలపై స్టే విధించిన కోర్టు

### - గ్రామప్రజల పక్షాన నిలిచిన వరదాపురం సూరి

### - అభినందనలు తెలిపిన గ్రామప్రజలు

ముదిగుబ్బ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని గాండ్లవారిపల్లి, ఎస్.బండ్లపల్లి గ్రామాల వద్ద వున్న తెల్లకొండను మైనింగ్ అధికారులు ఒక ప్రైవేటు సంస్థకు లీజుకు ఇవ్వ డంతో ఆ సంస్థ అక్కడ వున్న కొండలో తవ్వకాలు ప్రారంభిం చింది. అయితే కొన్ని నెలలుగా ఈ కొండపై తవ్వకాలు జరపరాదంటూ గాండ్లవారిపల్లి ప్రజలు ఆరాధ్య దైవమైన తెల్లకొండ రాయస్వామి పురాతన దేవాల యం ఆ కొండలో వున్నందున ప్రతి ఏటా ఆ కొండపై ఉత్సవాలు జరుపుకుంటారు. అయితే మైనింగ్ అధికారులు దేవాలయాన్ని తీసివేసే ప్రయ త్నంలో ఆ గ్రామప్రజలు అడ్డుకున్న సంగతి అం దరికి తెలిసిందే. తమ ఆరాధ్య దైవమైన తెల్ల కొండ రాయుడు గుడిని పెకలించడంతో గ్రామస్తులు అడ్డుకోవడం జరిగిందన్నార. అయితే పలు మార్లు అడ్డుకున్నా మైనింగ్ అధికారులు లెక్క చేయకు ం డా పనులు చేస్తుండగా గ్రామస్తులు అనేక మార్లు మైనింగ్ అధికారులకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో తమ ఆరాధ్యదైవం తెల్లకొండ రాయుని దేవాలయం పెకలించకుండా వుండేదుకు మాజీ ఎమ్మెల్యే వర దాపురం సూరిని గ్రామస్తులు సంప్రదించగా మీకు నేను వున్నానంటూ భరోసా ఇస్తూ తన సొంత ఖర్చుతో హైకోర్టుకు వెళ్లి దేవాలయం చుట్టూ అర కిలోమీటర్ వరకు ఎటువంటి తవ్వకాలు జరప రా దని హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆ గ్రామస్తులు ఆనం దం వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా కు ఇంత సహాయ సహకారాలు అందించి మా ఇలవేల్పు దైవమైన స్వామి దేవాలయాన్ని రక్షిం చడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజల పక్షపాతి అయిన వరదాపురం సూరిని ఎప్పటికీ మరు వలేమని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



స్టే పత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## నారా లోకేష్‌ను కలిసిన గోవర్ధన్‌రాజు

పుట్లూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పుట్లూరు మండలం కడవకల్లు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గోవర్ధన్‌రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతరం నారా లోకేష్ మండలంలోని స్థితిగతులు, తదితర వాటి గురించి గోవర్ధన్‌రాజుతో చర్చించినట్లు తెలిసింది.



నారా లోకేష్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న గోవర్ధన్‌రాజు

## బైజూస్ ట్యాబులు ఇన్‌స్టలేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్జెడి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

అనంతపురంలోని మండల విద్యా కార్యాలయంలో బైజూస్ ట్యాబులు ఇన్‌స్టాలేషన్ కార్యక్రమాన్ని ఆర్జెడి వెంకటకృష్ణారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు చేయకుండా తగు జాగ్రత్తలతో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఇ.వెంకటస్వామి, ఏఎస్ఓ ఓబులరెడ్డి, ఎంఆర్‌పి సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా ఎంపి పిఎస్ ఎటిపి రూరల్ ప్రాథమిక పాఠశాలలో జరుగు తున్న నాడునేడు పనుల పురోగతిని పరిశీలించారు.



బైజూస్ యాప్ ఇన్‌స్టలేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్జెడి

## నేడు పులి వాహనంపై దర్శనం ఇవ్వనున్న మణికంఠస్వామి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : అయ్యప్ప స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు(ఆదివారం) పులి వాహ నంపై మణికంఠస్వామి భక్తుల కు దర్శనం ఇవ్వనున్నట్లు గురుస్వామి పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలియ చేశా రు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వడ్డివారి పల్లి, వైఎస్సార్ కూడలి, మండల కేంద్రంలో అయ్యప్పస్వామి మదగజ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రజలు అయ్యప్పస్వామికి కాయ కర్పూరం సమర్పించి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొనా ్నరు.



పులి వాహనంపై మణి కంఠస్వామి(ఫైల్ ఫోటో)